:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(09.10.2020)**

**01.** పల్లవి : ఎదుట ఎవ్వరు లేరు ఇంతా విష్ణుమయమే ।
వదలక హరిదాస వర్గమైన వారికి ॥ ॥ ఎదుట ॥

**02.** చరణం : ముంచిన నారాయణ మూర్తులే జగమెల్ల ।
అంచిత నామములే ~~ఈ~~ అక్షరాలెల్ల ।
పంచుకొన్న శ్రీహరి ప్రసాద మీ రుచులెల్ల ।
తెంచివేసి మేలు తా తెలిసేటి వారికి ॥ ॥ ఎదుట ॥

**03.** చరణం : చేరి పారేటి నదులు శ్రీపాద తీర్థమే ।
భారపు భూమి ఇతని పాదరేణువే ।
సారపు కర్మంబులు కేశవు కైంకర్యంబులె ।
ధీరులై వివేకించి తెలిసేటి వారికి ॥ ॥ ఎదుట ॥

**04.** చరణం : చిత్తములో భావమెల్ల శ్రీ వేంకటేశుడే ।
హత్తిన ప్రకృతి ఎల్లా ఆతని మాయే ।
మత్తిలి ~~ఈ~~తని కంటె మరి లేవు ఇతరములు ।
తిత్తి దేహపు బ్రతుకు తెలిసేటి వారికి ॥ ॥ ఎదుట ॥

\- - -